# పక్షం పక్షం రేడియో

## గ్రామలక్ష్మి

ఫిబ్రవరి నెల 23 వ తేదీన గ్రామస్థుల కార్యక్రమం 'గ్రామలక్ష్మి' హైదరాబాద్ కేంద్రంనుంచి ప్రసారమైంది.

'మంచలి' గ్రామ మహిళా మండలి విజ్ఞానయాత్రగురించిన వివరాలు ప్రసారం చేశారు. స్త్రీలకు ఉపయోగకరంగా వుంది ఈ కార్యక్రమం కాని 'మహిళా మండల్సు' లాంటి మాటలు మాని మహిళా మండలులు లాంటి పూర్తి తెలుగు మాటలు వాడవలసింది.

* * *

పోతే రంగులరాట్నం కార్యక్రమంలో అదే రోజున బాలవేదిక కావాలని - అంటే బాలలకు ఒక 'వేదిక' వుండాలట. దాని మీద చర్చ ప్రత్యక్ష వ్యాఖ్యానంలాగా వినిపించారు. నిర్వాహకులు .... ఇలాంటివి సరే ఇంకా రంగురంగులుగా వుండాలి - చిన్నచిన్న పాటలు, చమత్కారాలు తమాషాలతో ఆ రంగుల రాట్నం.

* * *

## ఆటబొమ్మలు

అదేరోజున ఆటబొమ్మలు నాటికను రాత్రి 9-30 గంటలకు ప్రసారంచేశారు. రచన ఉషశ్రీ : ఆనేపి ఎస్. దీక్షితులు.

ఎం లీలాకుమారి, శ్యామలాంబ, శారదా శ్రీనివాస్, పి. రామారావు, కె వి. సుబ్బారావు పాల్గొన్నారు.

పిల్లల పెంపకం విషయంలో భార్యా భర్తల మధ్య పరస్పర విరుద్ధాభిప్రాయాలు తెలియజేసే ఈ చిన్న నాటికను రచయిత బాగానే నడిపారు.

* * *

## పేటెంటు మందు

హాస్య రచయిత శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ రచన. అందరికీ ఆ ఊళ్ళో చేతులు మారిపోయినాయి. డాక్టరుకు ఏం మందు ఇవ్వాలో తోచదు రోగులు బాధపడరేదు. తండ్రిలేకుండా చూసి కాంపౌండరు సాయంతో డాక్టరు పరీక్ష చదవాలనే కుతూహలంగల డాక్టరు కొడుకు అన్ని మందులూ కలిపి ఒక మందు తయారుచేసి బక్కెట్లో కలిపి ఇస్తాడు. కలకత్తానించి వచ్చిందని. అదే అతని పేటెంటుమందు.

అయితే తండ్రివచ్చి, తర్వాత కొడుకు డాక్టరువిద్య చదివినా అలాంటి పనులు ముందెప్పుడూ చేయకూడదంటాడు

ఇందులో రామస్వామి చౌదరి, (కుమారుడు) పి. రామమోహనరావు (డాక్టరు) నండూరి సుబ్బారావు (కాంపౌండరు) ప్రభృతులు పాల్గొన్నారు.

కాస్సేపు శ్రోతలు నవ్వుకోవడానికి ఈ పేటెంటు మందు పనిచేసింది.

* * *

## ధ్వని

శ్రీ కె. వి. ఎస్. శాస్త్రి సంపాదకుడుగా ఫిబ్రవరి 26 న ధ్వని మాగజైన్ కార్యక్రమం ప్రసారం అయింది. వివరాలకు పోకుండా చెప్పాలంటే సంస్కృతం పాలు ఎక్కువగా వున్నది ఈసారి. శ్రోతకు ప్రిక్షస్టేషన్ విందాం అనిపిస్తుంది. ప్రభావతీ. ప్రద్యుమ్నం, విజయ విలాస కావ్య సౌందర్య భావన, శిశిర ఋతువర్ణన ఇందులో ప్రసారం అయాయి. కొత్త నవీనత్వం కూడా శ్రోతలకు ఇవ్వాలి ఈ రేడియో మాగజైన్ శీర్షికలో.

## హరికథ

శ్రీ ప్రయాగ నరసింహశాస్త్రి వెంకటాద్రిస్వామి చరిత్రను ఫిబ్రవరి 27 కథాకాలక్షేపంగా వినిపించారు. ఇలాంటి కొత్త కథలు హరికథా సాహిత్యానికి కావలసినవే - ? కథకుడు సిద్ధహస్తుడు గనుక మధ్యలో అంతరాయం కూడా పాటించక శ్రోతలు రంజితులైనారు.

## ఎండమావులు

రచన : ఎన్. సుబ్బారావు

గుర్రపు పందాలు జూదాలు ఆడే తండ్రి, కొడుకు - స్నేహితుడు. తల్లి, పెళ్ళికావల్సిన పిల్లా, కథను నాటికగా ప్రసారం చేసారు. ఏమిటోగా వుంది ప్రసారం. సరే ఒక పాత్ర తప్ప అందరూ సిబ్బందిలోనివారే పాల్గొన్నారు. గనుక డిపార్టుమెంటుకు అట్టే నష్టం వుండదేమో ?

——:o:——

## ఓ స్వామి!

నా యదలోని శిలపైని
నీ రూపు మరువలేనో స్వామి !

భారమైన ఈ బ్రతుకు భవదీయ
స్తవనీయ పాదపద్మాల చెంత
ఇసుమంత తరియింపనీవోయి !

యమునాతటపులిని సీమల
చరియించు రాధికా హృదయ
భావాల ప్రసరించు నామదిని.

హృదయమును పెంచి
దూరదూరాలఁ జూచినా
అంధకారమెగాని అరుణరేఖలులేవు.
ఎక్కడున్నాఁడవో ! ఏమి ఎఱుగనిదాన
ఓ మహాభాగ ! నీకోసమే ఈ నిరీక్షణ !

ఏమిసేతును దేవ ? నీదు
పాదాల పూజింప సుమమాలు కొనితేర
పోఁడిమి వీడి వాడి వత్తలై పోయె
నీ రామికై వగచు నాకనుదోయి
స్రవియించు కన్నీటి ధారలె మిగిలె !

రచన : "గౌరీశంకర్"

Source: Press Academy Website, Chukkani, Mar 1962

Disclaimer: This topic/article/write-up has been posted here to increase the availability of some rare, forgotten and precious material for appreciation by a wider audience and with no intention what so ever of copy right violation. Request for removal of any copyrighted material, by the owner, will be promptly complied with.

Maganti Vamsi Mohan
http://www.maganti.org/